చిన్నారిలోకం

మాట్లాడే గుహ

ఒక రోజున ఒక ముసలి సింహం వేటకు వెళ్ళింది. ఉదయమంతా ఆహారం కొరకు వెతికి వెతికి వేసారింది. కాని దాని కెటువంటి తిండి లభించలేదు. చాలా ఆకలిగావుంది. చివరకు అది ఒక నక్కయొక్క గుహ దగ్గర కొచ్చింది. గుహలోనికి తొంగిచూసింది. లోన నక్క లేదు?

"నక్క వేటకు వెళ్ళి వుంటుంది. ఈ గుహలో ఆ నక్క తిరిగొచ్చేవరకూ వుంటాను. వేట పూర్తికాగానే తిరిగి వచ్చేస్తుందిగదా! అప్పుడు నేను దాన్ని చంపి తినేస్తాను. అంతవరకూ నేనుపోను!" అనుకొని ఆ సింహంవెళ్ళి ఆగుహలో పడుకొంది.

మధ్యాహ్నమయేప్పటికి నక్క తనవేట ముగించుకొని తీరిగ్గా త్రేపుతూ తన గుహ దగ్గరకు చేరుకొంది. నక్క ఎప్పుడూ జాగ్రత్తగానే వుంటుందికదా! ఆ నక్క తన గుహముందు దారిలో ఏదో జంతువుయొక్క పాదముద్రికలు చూసింది. ఆ పాదముద్రికలు సరాసరి తన గుహలోకే వెళ్ళినవి. కాబట్టి "నా గుహలో ఏదోజంతువున్నది. ఎందుకైనా మంచిది, గుహలో శత్రువు లేడని తేలేవరకూ నేను లోనికి పోను?" అని నిశ్చయించుకొన్నది.

కొన్ని విముషాలాలోచించి ఒక యుక్తి వన్నింది నక్క. "ఓ గుహా! గుహా! నే నెప్పుడూ వేటకువెళ్ళి తిరిగొచ్చేప్పుడు ను వ్వాహ్వానించేదానివికదా! ఇవ్వాళ మరి మెదలకుండా వూరుకొన్నావే!" అన్నది బిగ్గరగా. కాని, గుహలోనుంచి ఏవిధమైన జవాబురాలేదు.

"గుహా! గుహా! ఎందుకని నన్నాహ్వానించటంలేదు? కోపమొచ్చిందా నీకు? ఐతే నే వెళ్ళిపోతున్నా!"అన్నది నక్క కొంచెంసేపాగి.

నక్కమాటలు విని సింహం, ఈ విధంగా ఆలోచించింది: "ఈ గుహ ఆహ్వానించేవరకూ నక్క లోనికి రాదుగాబోలు. ఇప్పుడీ గుహ ఆహ్వానించలేదు. ఎందుకనంటే నాకు భయపడిందన్నమాట? కాబట్టి గుహకు బదులు నేనే ఆహ్వానిస్తాను!" ఈ విధంగా ఆలోచించుకొని ఆ తెలివిమాలిన సింహం "ప్రియమైన నక్కబావా! నీ కిదే సుస్వాగతం! రా!" అన్నది.

నక్కకు నిజం తెలిసిపోయింది. లోన సింహ మున్నదని తేలిపోయింది!

"కృతజ్ఞత గుహ మఱదలా! నీ దగ్గరవున్న మృగరాజుగారిని బైటకు గెంటేశాక వస్తానులే!" అని పరుగుతీసింది.

—అడ్డుమిల్లి.

తాతసంచీ

బొల్లిముంత వెంకటకృష్ణ

ఓ ముసలితాత చేతి సంచీ కర్రకి తగిలించుకుని పొరుగూరికి ప్రయాణమై వెళుతున్నాడు. ఆతనివెంట పెంపుడుకుక్క జాకీ కూడా వెళుతోంది. ఆ ఇద్దరూ ఓ చిన్న అడివిగుండాదాటవలసి వచ్చింది.

ముసలితాత ఆదమరవున పోతుండగా కర్రనించి సంచీ జారిపడిపోయింది చూసుకోకుండానే ముందుకు సాగిపోయాడు తాత.

ఆ సంచి ఓ చెట్టుపంగలో ఇరుక్కుంది.

ఓ చుంచెలుక సంచినిచూసింది. "ఓహో! కష్టపడకుండానే చక్కని ఇల్లు తయారయింది" అని అనుకొంది. చక్కా సంచిలో దూరింది. తీవిగా తిరిగింది.

ఇంతలో ఓ కప్ప వొచ్చింది. సంచిని చూసింది. 'బెక్ బెక్' లోపల ఎవరూ? అనడిగింది.

'కిస్ కిస్ చుంచెలుకని. నీవూ?' అనడిగింది చుంచెలుక.

'నేను బెక బెక బావురు కప్పని. ఇట్లోకి నేనూ వస్తా' అన్నది కప్ప. సరే అంది చుంచెలుక. అవి రెండూ సంచీలో కాపరం పెట్టాయి.

కాసేపటికి కుందేలు వొచ్చింది. సంచిని చూసింది.

"లోపల ఎవరండీ?" అనడిగింది.

"కిస్ కిస్ చుంచెలుకా; బెక్ బెక్ బావురు కప్పా ఉన్నాం. నువ్వెవ్వరివి?"

"గడబిడ తడబిడ కుందేలుని. నాకూ కాస్త చోటిస్తారా?" అనడిగింది కుందేలు.

"సంతోషమా? లోపలికి దయచేయండి!" అన్నాయి కప్పా, ఎలుకానూ. ఆమూడు జీవాలు కులాసాగా కాలక్షేపం సాగించాయి.

ఇంతలో ఒక గుంట నక్క వొచ్చింది తోకఊపుకుంటూ.

"లోపల ఎవరున్నారు?" అనడిగింది నక్క. "కిస్ కిస్ చుంచెలుక. బెక్ బెక్ బావురు కప్ప, గడబిడ తడబిడ కుందేలూను" అనిజవాబు వొచ్చింది.

"మరి నువ్వెవ్వరివి?" అనిప్రశ్న వొచ్చింది.

"నేనా జిత్తూ, ఎత్తూ గుంట నక్కని. నన్నుకూడా లోపలికి రమ్మంటారా?"

లోపలున్న జీవాలు ఒకపక్కకి వొత్తిగిల్లాయి. నక్క లోపలికి చేరింది. పాటలూ, పదాలూ మొదలు పెట్టాయి.

మరి కాసేపటికి తోడేలు వొచ్చింది.

"లోపల ఎవరున్నారు?" అనడిగింది.

"కిస్ కిస్ చుంచెలుక, బెక బెక బావురు కప్ప, గడబిడ తడబిడ కుందేలు, జిత్తూ ఎత్తూ గుంట నక్కా...నువ్వెవరివి?"

"నేనా, కూతల మేతల తోడేలుని ... నాకూ చోటివ్వండి!" అన్నది తోడేలు.

"ఇప్పటికే ఇరుకయింది. ఇల్లు పెటపెట లాడుతోంది?" అన్నాయి లోపలి జీవాలు.

"ఫర్వాలేదు. అట్లాగే కలిసి వుందాం" అంది తోడేలు.

"నీ ఇష్టం" అన్నాయి లోపల జీవాలు.

తోడేలు బలవంతాన సంచీల్లో దూరింది. సంచి కాస్తా కుట్లు తెగి బదాబదలయింది!

ఇంతలో కుక్క 'భౌ భౌ' మనడం వినిపించింది. ముసలితాత కొంతదూరం వెళ్ళాక చూసుకొంటే సంచి కనపడలేదు. దాంతో వెనక్కి తిరిగి వొచ్చాడు. అతనికిముందుకుక్క సంచికోసం వెదుకుతూ వొచ్చింది. అదే అరచింది.

కుక్క అరుపువిని సంచిలో జీవాలు కాలికి బుద్ధిచెప్పాయి. చిరిగిపోయిన సంచీని తీసుకుని, ఉసూరుమంటూ తాత ఇంటికి తిరిగిపోయాడు.

[ఉక్రెయిన్ జానపదగాథను అనుసరించి]

"దాగుడుమూతలు"

చిన్నారి, పొన్నారిబాలా! ఈ బొమ్మలో కొన్ని ఆకులు, పూలు, మొగ్గలువున్నాయి కదూ? అంటే అది ఒక లత. ఆ లతలో కొందరు దొంగలు ఆ పూలల్లోని మకరందాన్ని తాగాలని దాగేరు. ఆ దొంగలెవరో, ఎక్కడున్నారో చూచి ఆ లతతో కాస్త చెపుతావా? బాబూ?

చిత్రకారుడు: శ్రీ వెల్లటూరి పూర్ణానందశర్మ

బంగారు కడ్డీ!

గోదావరి జిల్లాలో
కోనసీమ గ్రామం
లోనవుండె గుర్రాజను
లోభి, పరమలోభి నిజం!

గుర్రాజుకు ధనముచూడ
గుర్రంలా నడచుమనను!
ధర్మమన్న దయ్యంలా
దద్దరిల్లె – ధడుసు!!

ఒక్క అర్ధరాత్రివేళ
ఎక్కడినుంచో గుంపు
ఒక్కుమ్మడి వచ్చారు!
ఒకేకోల చేశారు!

గుర్రునిద్ర మునిగివున్న
గుర్రాజుకు మెళుకువొచ్చె!
గడబిడకథ ఏమిటోని
గడియ తెరచి అడిగాడు!!

"కోమటి గురయ్యగారు
గోలచేయకండి బాబు!
గోయితవ్వ బంగారం
గుణపానికి తగిలింది!!

"గుండె దిటవు సేసుకొనీ
పండు! మాదురోజులనీ,
పండుగ అల్లుళ్లమలే
బయలుదేరొస్తిమయ్యా!"

బంగారపు కడ్డీని
కంగారుగ అందుకొనీ
పదిలంగా లెక్కవేసె
పదలానికి తగ్గదనీ!!

"ఇరుగు పొరుగు వారలు
ఈవిషయం విన్నారా!
తెల్లవారకుండ వచ్చు
ఎర్రటోపీ పహారా!!"

అని మనసున తలచివేగ
అందించెను మూడునూర్లు!
అందుకొన్న వారిపరుగు
ముందు – బలాదూరుకాస్లు!!

గీటురాయి మీదకడ్డి
గీటుపెట్టి కమసాలీ
"ఇనపకడ్డి మీద పూత
ఇది అంతా మోసం"

అన్నమాట విన్నయంత
అదిరిపోయె గురవయ్యా!
ఆస్తి మూడు నూర్లునాకు
నాస్తి ఆయె సయ్యా!!

ఉన్నదానితోడ తృప్తి
అన్నవాడె, మనిషయ్యా!!
చిన్నముఖం చేసుకొనీ
అన్నాడా గురవయ్యా!!

"ఎల్లోరా"



ఈ సంవత్సరం కేన్స్ చలన చిత్రోత్సవంలో ప్రథమ బహుమతిపొంది అందరిచే కొనియాడబడిన ఇటాలియన్ భారతీయ చిత్రం 'పథేర్ పాంచాలి' లోని ఒక సుందర దృశ్యం.

ప్రపంచ జనాభా: ఆహారోత్పత్తిసమస్య

ఆదిమానవులు నాగరికత వేపు పురోగమించటంలో సాధించిన తొలి విప్లవ విజయాలలో వ్యవసాయంఒకటి. వ్యవసాయం ఆరంభమయేదాకా మానవుడు సంచారజీవి; అతను తన ఆహారాన్ని వెతుకుతూ, వెంటాడుతూ, వేటాడుతూ తిరిగాడు. అతనికి స్థిర నివాసమంటూ లేదు. పాత రాతియుగంలో వేటాడేసాధనాలను అత్యుత్తమస్థాయికి తెచ్చుకున్న నియాండర్తాల్ మానవుడి తాలూకు శిథిలాలు దాదాపుప్రపంచమంతటా కానరావటానికి కారణం అతని సంచార జీవితమే.

ఇటువంటి సంచారజీవి స్థిరనివాసిగా మారటం రెండురకాల విప్లవ పరిణామాలను సూచిస్తుంది. ఒకటి మానవుడి జ్ఞానంలో కలిగిన గొప్ప మార్పు. ఎందుచేతనంటే, మానవుడు అంతకుపూర్వం తానుగాని, ఏ ఇతర జంతువుగాని బుద్ధిపూర్వకంగా చేసి ఉండని పనిని ప్రారంభించాడు. తనకు ఆహారం సమకూర్చే తృణాలను ఏకసంయోగీకరించి కొత్తవి సృష్టించి వాటిని పెంచి తనకుఅవసరమైన ఆహార సమృద్ధిని సాధించుకున్నాడు.

ఈకాలంలో సయితం ఒకదేశం ఆహారం తిరుగుపోగొట్టుకుని స్వయంపోషకత్వం సాధించుకోవడం గొప్ప విషయంగా భావించబడుతున్నప్పుడు ఆనాడు ఒక సంచార మానవ సంఘం స్థిరంగా ఒక ప్రాంతంలో నివాసం ఏర్పరచుకుని తనకు గావలసినఆహారం ఆప్రాంతంలోనే ఉత్పత్తి చేసుకోగల గడమంటే ఆ సమాజంయొక్క జీవితంలో ఎంతగొప్పవిషయమో మనం ఊహించవచ్చు. ఆ సంఘంయొక్క స్వరూపంలోఎటువంటిగొప్పమార్పులు వచ్చాయో మనం ఊహించుకోవచ్చును వ్యక్తుల జీవితంలో ఎటువంటి మార్పులు వచ్చాయో ఊహించవచ్చు. ఇదే రెండవ విప్లవపరిణామం.

మన దేశంలోని ఆదిమ అనాగరిక జాతులవారుకూడా కొయ్యనాగళ్లతో భూమిని దున్ని వ్యవసాయం చేస్తారు. ఈ వ్యవసాయం చూస్తే మన కిప్పుడు జాలి వేస్తుంది. కాని వీరు చేసే వ్యవసాయం దాదాపు ఎనిమిదివేల ఏళ్ళనాటి వ్యవసాయం లాటిదని మనం గుర్తించుకోవాలి (8 వేల ఏళ్లక్రితం మానవులు పంట కొయ్యడానికి ఉపయోగించిన రాతి కొడవళ్లు దొరికాయి). మనం చేసే వ్యవసాయమైనా ఏమంత ఆధునికమైనదికాదు. అమెరికా, రష్యా మొదలైన దేశాలలో ఉండే వ్యవసాయక్షేత్రాలు చూసివచ్చిన వారికి మన వ్యవసాయ పద్ధతులు చాలా పురాతనమైనవిగానే కనిపిస్తాయి.

వ్యవసాయంతోపాటు పసుపోషణకూడా మానవుడి ఆహార సమస్యను పరిష్కరించింది. తొలి ఆర్య ఋషి సత్తములు కేవలం తమ ఆహారం కోసమే గోవులనూ, జింకలనూ పెంచేవారు (బౌద్ధ జైనమతాలు వ్యాపించేవరకూ శాకాహార నియమం ఆర్య బ్రాహ్మణులకులేదు. వారు గోవధా, గోభక్షణా ఎప్పుడు మానారో స్పష్టంగా తెలీదు.)

సంచార మానవ సంఘాలలో జన సంఖ్య పరిమితంగా ఉండేది. ఈ సంఘాలలో జనాభా ఒక ప్రమాణం మించేసరికి సంఘం ఏకకణజీవిలాగా విభజనపొంది రెండయేది. కాని వ్యవసాయంవచ్చాక ఒకేచోట సహజీవనం చేయగలిగిన జనాభాసంఖ్య 20 రెట్లు పెరిగిందని శాస్త్రజ్ఞులుచెబుతున్నారు.

వ్యవసాయం రాకముందు ఆర్య సంఘాలలో వెయ్యి మంది వరకూ ఉండేవారనుకుంటే, వ్యవసాయం వచ్చాక 20 వేల మంది ఒకచోట నివసించారనుకోవచ్చు. అలాటి జన నివాసాలు ఆ కాలపు నగరాలు (హరప్పా, మొహెంజోదారో నగరాలు ఇలాటివే). ఈ నగరాలలో వృత్తి విభజన పూర్వంకంటె చాలా విపులంగా సాగి నాగరికతకూ, కులాలకూ కూడా పునాది ఏర్పడింది.

ఆనాటి నుంచి ఈనాటి వరకూ సంఘం ఎంతో అభివృద్ధిచెంది, జ్ఞానం ఎంతో అభివృద్ధిఅయి, నాగరికత ఎంతగానో పురోగమించి నప్పటికీ ఈ ఆహారసమస్య మానవుణ్ణి వదలకుండా ఉన్నది. దీనికి కారణ మేమిటంటే మానవ సమాజం ఒక్కొక్కదశ దాటుతున్న కొద్దీ, మానవ సంబంధాలలో ఒక్కొక్క మార్పే జరుగుతున్నకొద్దీ అనేక కొత్త సాంఘిక, ఆర్థిక, వైజ్ఞానిక సమస్యలు ఏర్పడి వాటి పరిష్కారంతో ఈ ఆహారోత్పత్తి సమస్యను సమన్వయించవలసి వచ్చింది. కొద్ది ఉదాహరణలు తీసుకుందాం.

తొలి ఆర్య నాగరికతలో పశుపాలనా, వ్యవసాయమూ సైద్ధ్యులచేతిలో ఉండేవి. బ్రాహ్మణ క్షత్రియులతో పాటు వైశ్యులకూడా సమగ్రమైన ఆర్యులే, ఉపనయన వేదాధ్యయనాది హక్కులు కలవారే. కాని రానురాను వ్యవసాయం బానిసల చేతిలోకి పోయింది. భూమిపై ఎట్టిహక్కులూ లేని ఈ బానిసలు (శూద్రులు) కనపడని సంకెళ్ళతో భూమికి కట్టివేయబడ్డారు. జమీందారీ యుగం అంతరించేదాకా కర్షకుడికి ఈ బానిసత్వం పోనేలేదు.

పారిశ్రామిక యుగారంభం

పారిశ్రామిక యుగారంభంలో పారిశ్రామిక నగరాలు ఏర్పడ్డాయి. పరిశ్రమలు నడపటానికి కూలీలు చవుకగా కూలీ అవసరమయింది. బానిసత్వం నిర్మూలించబడింది. పొలాల మీది నుంచి మాజీ బానిసలు తరిమివేయబడ్డారు. తమ శ్రమశక్తిని పొట్టకోసం పారిశ్రామికులకు అమ్ముకునే "స్వేచ్ఛ" వారికి లభించింది.

మొట్ట మొదటగా ఈ మార్పు ఇంగ్లండులో ఆరంభమయింది. గ్రామాలలో బతుకుతెరువు పోగొట్టుకున్న జనం నగరాలకుఎగబడ్డారు. వ్యవసాయదారులుగా ఉంటూ కొనసాగించిన గృహపరిశ్రమలు పోయి, వాటిస్థానే భారీ యంత్రాలమధ్య, మంచి గాలి కూడా పీల్చే అవకాశాలులేని ఫ్యాక్టరీలలో మందలలోబోలె శ్రమించే స్థితి ఏర్పడింది. పూర్వం ఎన్నడూ లేని ఈ పారిశ్రామిక క్రామికవర్గం ఏర్పడడంతోబాటూ, పూర్వం ఎన్నడూ కనివినని సంపదా, దానితోబాటు ఆ సంపదను ఉత్పత్తిచేసేవారి భయంకర దారిద్ర్యమూ పుట్టుకొచ్చాయి.

ఇది పెద్దహామ్పు. దీనితోబాటుఇంకా అనేకమార్పులు జరిగాయి. కార్ఖానాలూ యంత్రసహాయంతో నడవనారంభించగానే నేత మొదలుగాగల జీతపనులవారికి పనిలేకుండాపోయింది. వ్యవసాయంలోకూడా మార్పు లేర్పడ్డాయి. బంజర్లూ, చిత్తడినేలలూ సాగులోకి తీసుకురాబడ్డాయి. పశువుల మేతకు ప్రత్యేకించిన బీళ్ళుకూడా పొలాలుగా మారాయి. దున్నటానికీ, నూర్పిళ్లకూ కొత్తసాధనాలు వచ్చి, వ్యవసాయంమీద బతికేవారి సంఖ్యను ఇంకా తగ్గించి వారిని పట్టణాలకు తరిమేశాయి.

నిరుద్యోగుల సంఖ్య పెరిగి కార్మిక జీతనాలు తగ్గినకొద్దీ పారిశ్రామిక యజమానులు బాగుపడ్డారు. కార్మికులు సంఘటిత పడలేదు. కార్మిక సంఘాలు లేవు, అతి దుర్భరమైన పరిస్థితులలో నరకకూపాలకు ఏమాత్రము తీసిపోని గనులలో ఫ్యాక్టరీలలో స్త్రీలూ, పిల్లలూసయితం క్రూరమైన దోపిడీకి గురిచేయబడ్డారు. "ఫ్యాక్టరీ పొగలను పోలిన నిరాశామేఘం" దేశాన్ని ఆవరించింది.

ఇదంతా శాస్త్ర పరిజ్ఞానంద్వారా జరిగినమార్పే అనటానికి సందేహం లేదు. శాస్త్రజ్ఞానం ఉక్కు పరిశ్రమనూ, ఆవిరి యంత్రానికీ దారితీసింది. బొగ్గుతో నడిచే ఆవిరి యంత్రాలు ఓడలకు వాడబడ్డాయి. ఇవి ఓడలు నడపటానికి ఉపయోగించిన తొలి విప్లవ విజయాలలో వ్యవసాయంఒకటి. వ్యవసాయం ఆరంభమయేదాకా మానవుడు సంచారజీవి; అతను తన ఆహారాన్ని వెతుకుతూ, వెంటాడుతూ, వేటాడుతూ తిరిగాడు. అతనికి స్థిర నివాసమంటూ లేదు. పాత రాతియుగంలో వేటాడేసాధనాలను అత్యుత్తమస్థాయికి తెచ్చుకున్న నియాండర్తాల్ మానవుడి తాలూకు శిథిలాలు దాదాపుప్రపంచమంతటా కానరావటానికి కారణం అతని సంచార జీవితమే.

ఇటువంటి సంచారజీవి స్థిరనివాసిగా మారటం రెండురకాల విప్లవ పరిణామాలను సూచిస్తుంది. ఒకటి మానవుడి జ్ఞానంలో కలిగిన గొప్ప మార్పు. ఎందుచేతనంటే, మానవుడు అంతకుపూర్వం తానుగాని, ఏ ఇతర జంతువుగాని బుద్ధిపూర్వకంగా చేసి ఉండని పనిని ప్రారంభించాడు. తనకు ఆహారం సమకూర్చే తృణాలను ఏకసంయోగీకరించి కొత్తవి సృష్టించి వాటిని పెంచి తనకుఅవసరమైన ఆహార సమృద్ధిని సాధించుకున్నాడు.

ఈకాలంలో సయితం ఒకదేశం ఆహారం తిరుగుపోగొట్టుకుని స్వయంపోషకత్వం సాధించుకోవడం గొప్ప విషయంగా భావించబడుతున్నప్పుడు ఆనాడు ఒక సంచార మానవ సంఘం స్థిరంగా ఒక ప్రాంతంలో నివాసం ఏర్పరచుకుని తనకు గావలసినఆహారం ఆప్రాంతంలోనే ఉత్పత్తి చేసుకోగల గడమంటే ఆ సమాజంయొక్క జీవితంలో ఎంతగొప్పవిషయమో మనం ఊహించవచ్చు. ఆ సంఘంయొక్క స్వరూపంలోఎటువంటిగొప్పమార్పులు వచ్చాయో మనం ఊహించుకోవచ్చును వ్యక్తుల జీవితంలో ఎటువంటి మార్పులు వచ్చాయో ఊహించవచ్చు. ఇదే రెండవ విప్లవపరిణామం.

మన దేశంలోని ఆదిమ అనాగరిక జాతులవారుకూడా కొయ్యనాగళ్లతో భూమిని దున్ని వ్యవసాయం చేస్తారు. ఈ వ్యవసాయం చూస్తే మన కిప్పుడు జాలి వేస్తుంది. కాని వీరు చేసే వ్యవసాయం దాదాపు ఎనిమిదివేల ఏళ్ళనాటి వ్యవసాయం లాటిదని మనం గుర్తించుకోవాలి (8 వేల ఏళ్లక్రితం మానవులు పంట కొయ్యడానికి ఉపయోగించిన రాతి కొడవళ్లు దొరికాయి). మనం చేసే వ్యవసాయమైనా ఏమంత ఆధునికమైనదికాదు. అమెరికా, రష్యా మొదలైన దేశాలలో ఉండే వ్యవసాయక్షేత్రాలు చూసివచ్చిన వారికి మన వ్యవసాయ పద్ధతులు చాలా పురాతనమైనవిగానే కనిపిస్తాయి.

వ్యవసాయంతోపాటు పసుపోషణకూడా మానవుడి ఆహార సమస్యను పరిష్కరించింది. తొలి ఆర్య ఋషి సత్తములు కేవలం తమ ఆహారం కోసమే గోవులనూ, జింకలనూ పెంచేవారు (బౌద్ధ జైనమతాలు వ్యాపించేవరకూ శాకాహార నియమం ఆర్య బ్రాహ్మణులకులేదు. వారు గోవధా, గోభక్షణా ఎప్పుడు మానారో స్పష్టంగా తెలీదు.)

సంచార మానవ సంఘాలలో జన సంఖ్య పరిమితంగా ఉండేది. ఈ సంఘాలలో జనాభా ఒక ప్రమాణం మించేసరికి సంఘం ఏకకణజీవిలాగా విభజనపొంది రెండయేది. కాని వ్యవసాయంవచ్చాక ఒకేచోట సహజీవనం చేయగలిగిన జనాభాసంఖ్య 20 రెట్లు పెరిగిందని శాస్త్రజ్ఞులుచెబుతున్నారు.

వ్యవసాయం రాకముందు ఆర్య సంఘాలలో వెయ్యి మంది వరకూ ఉండేవారనుకుంటే, వ్యవసాయం వచ్చాక 20 వేల మంది ఒకచోట నివసించారనుకోవచ్చు. అలాటి జన నివాసాలు ఆ కాలపు నగరాలు (హరప్పా, మొహెంజోదారో నగరాలు ఇలాటివే). ఈ నగరాలలో వృత్తి విభజన పూర్వంకంటె చాలా విపులంగా సాగి నాగరికతకూ, కులాలకూ కూడా పునాది ఏర్పడింది.

ఆనాటి నుంచి ఈనాటి వరకూ సంఘం ఎంతో అభివృద్ధిచెంది, జ్ఞానం ఎంతో అభివృద్ధిఅయి, నాగరికత ఎంత పోతే బ్రిటిష్ సమాజంలో ఈ తాడు మారుమ అవసరం వుండేదికాదు. కాని ఆ తప్పు శాస్త్రజ్ఞానానిదికాదు. శాస్త్రజ్ఞానం ప్రజలపరం కానప్పుడల్లా సాంఘిక సంక్షోభం కలిగితీరుతుంది. ఆ సంక్షోభంనుంచి సమాజం పునర్నిర్మాణంనుంచి సమాజం పునర్నిర్మాణం అవుతున్నది దానిఫలితంగా ఎడారులు తిరిగి సస్యక్షేత్రాలుగా మార వారంభిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణలు మనకు రష్యాలో కనిపిస్తాయి.

ధాన్యపు మొక్కలకు సంబంధించిన పరిజ్ఞానంకూడ ఉత్పత్తిదారుకు అవసరం. ఇటువంటి పరిజ్ఞానంకూడా నానాటికీ హెచ్చుతున్నది. కనీసం 36 దుక్కుల వాన కురిసేచోట తప్ప ఒకప్పుడు గోధుమ పండేదికాదు. ఇప్పుడు గోధుమను 24 దుక్కుల వాన కురిసేచోటకూడా పండిస్తున్నారు. అంతేకాదు; శాస్త్రవేత్తలు జీవశాస్త్ర పరిశోధనలద్వారా కొత్త రకం గోధుమ ఉత్పత్తిచేసి, త్వరగా పంటకువచ్చేరకాలూ, తుషారానికీ, తెగుళ్లకూ గురికానివీ, ఆకుతక్కువా, కంకి ఎక్కువా తొడిగేవీ అయిన రకాలను సాగులోకి తెస్తున్నారు. కెనడాలో గోధుమ పొలాల విస్తీర్ణం ఈశతాబ్దం మొదటి 80 ఏళ్ళలో దాదాపు 7 రెట్లు పెరిగింది. ఆస్ట్రేలియా, ఆర్జెంటీనాలలో మూడురెట్లు పెరిగింది. గత యాభైఏళ్ల కాలంలో వ్యవసాయ విధానాలు ఎంత అభివృద్ధి అయాయంటే ఒకప్పుడు పండినచోట 10 పుట్లుకూడా పండిస్తున్నారు.

ప్రపంచ జనాభాలో ఎక్కువమంది వీటిపై ఆధారపడతారు. కాని వీటిని గురించినపరిశోధనలు ఇప్పుడిప్పుడే మన దేశంలో ఆరంభమయాయి. ఆసియాలో ప్రతిదేశమూ వరి పండిస్తుంది. రకరకాల వరిజాతులతో ప్రయోగాలుజరుగుతున్నాయి, ఈ ప్రయోగాలు సఫలమైతే ఆసియా జనాభా సమస్య ఆహారసమస్యగా పరిణమించ నవసరం ఉండదు.

ఇంతేకాదు, ధాన్యపు మొక్కలలో మార్పులు – అభివృద్ధికరమైన మార్పులు తీసుకువచ్చేటందుకు పరమాణు పరిశోధనలూ, ఎరువులకు సంబంధించిన పరిశోధనలూ, కలుపునూ, తెగుళ్ళు కలిగించే క్రిమికీటకాలనూ నాశనంచేసే రసాయనాలూ ఆహారోత్పత్తి అభివృద్ధికి ఎంతో తోడ్పడగలవు.

పంటలను పాడుచేసే కీటకాలలో అగ్రతాంబూలం మిడతల దాడులది. 30 ఏళ్ళ క్రితందాకా ఈ మిడతలదండు "రహస్యాలు" శాస్త్రవేత్త లెరగరు. కాని గత యుద్ధసమయం వీటిమూలంగా ఆఫ్రికా, రష్యా మొదలైన దేశాలలో పంటలు పాడయే తరుణంలో వీటికి విరుద్ధంగా చర్యలు తీసుకోబడ్డాయి. ఆ చర్యలలో రష్యాకూడా పాల్గొన్నది. మిడతలవల్ల పంటలకు కలగదగిన నష్టం తొలగిపోయింది.

మాల్తూస్ సిద్ధాంతం సరియైనదికాదు

భూమిని గురించీ, పంట మొక్కలను గురించీ శాస్త్రజ్ఞానం అంతగా లేని కాలంలో – 18 వ శతాబ్దం అంతంలో-టామస్ మాల్థస్ అనే ఆయన జనాభా పెరిగినట్టుగా ఆహారోత్పత్తి పెరగబోదని ప్రపంచాన్ని అదరగొట్టాడు. కాని ఆహారోత్పత్తి పెంచటానికి ఆయన ఊహించని మార్గాలెన్నో అమలులోకి వచ్చాయి. ఇప్పటికీ మూడింట రెండువంతుల ప్రపంచ జనాభా తగినంత ఆహారం పొందటంలేదు. కాని ఒకవంక ఆహారోత్పత్తిని తగ్గించి, ఆహారాన్ని గోదాములలో మురగబెట్టి, కొంత ఆహారాన్ని బుద్ధిపూర్వకంగా నాశనంచేసే దేశాలున్నంతకాలమూ ఈ ఆహారోత్పత్తి మరుబొత్తిగా జనాభా తప్పు అనుకోవటానికి వీలులేదు.

ఆహారోత్పత్తిపై చెప్పటానికి తీసుకోదగిన చర్యలింకా చాలా ఉన్నాయి. ప్రపంచంలో ఉండే భూభాగంలో మూడోవంతు – దాదాపు 2 కోట్ల చదరపుమైళ్ళు – ఎడారిభూమి-అనేక కోట్ల ఎకరాలఎడారిభూమి, నీరుంటే చాలు,పంటచేలుగా మారిపోతుంది.

భారతీయ క్రైస్తవులు విశేష సంస్కృతిని నిర్జరించి, భారతీయ సంస్కృతిని నిలబెట్టుకోవాలని బొంబాయి ప్రభుత్వ చీఫ్ ఇంజనీర్ డబ్ల్యు. యస్. మాస్కరెన్హాస్ విజ్ఞప్తిచేశారు.

శంకర్ ప్రొడక్షన్స్‌వారి 'సదారమ'లో కళ్యాణ్‌కుమార్, కాసిక్

శ్రీ కొడవటిగంటి కుటుంబరావు